## 'చేసేవారు' మరియు 'చేయించేవారి' స్మృతి ద్వారా కర్మాతీత స్థితి యొక్క అనుభవము

ఈ రోజు కళ్యాణకారీ తండ్రి తమ సహచరులైన కళ్యాణకారీ పిల్లలను చూస్తున్నారు. పిల్లలందరూ చాలా లగనముతో, ప్రేమతో విశ్వ కళ్యాణ కార్యము చెయ్యటంలో నిమగ్నమై ఉన్నారు. ఇటువంటి సహచరులను చూసి బాప్ దాదా సదా - వాహ్, సహచరులైన పిల్లలూ, వాహ్! అన్న పాటను పాడుతూ ఉంటారు. మీరందరూ కూడా వాహ్-వాహ్ అన్న పాటను పాడుతూ ఉంటారు కదా? ఈ రోజు బాప్ దాదా నలువైపులా ఉన్న సేవ యొక్క గతిని చూసారు. దానితో పాటు స్వ పురుషార్థము యొక్క గతిని కూడా చూసారు. మరి సేవ మరియు స్వ పురుషార్థము, ఈ రెండింటి గతిలో ఏం చూసుంటారు? మీకు తెలుసా? సేవా గతి తీవ్రంగా ఉందా లేక స్వ పురుషార్థపు గతి తీవ్రంగా ఉందా? ఏమంటారు? రెండింటిలో బ్యాలెన్స్ ఉందా? లేదా? మరి ఆత్మలకు మరియు ప్రకృతికి విశ్వ పరివర్తన అనే బ్లెస్సింగ్ (దీవెన) ఎప్పుడు లభిస్తుంది? ఎందుకంటే బ్యాలెన్స్ ఉన్నట్లయితే మీ అందరికీ ఏ ఆశీర్వాదమైతే లభించిందో, అది ఇతరులకు లభిస్తుంది. మరి తేడా ఎందుకు ఉంది? మీరు ఏమని చెప్పుకుంటారు - కర్మయోగి అనా లేక కేవలము యోగి అనా? కర్మయోగులు కదా! పక్కానే కదా? మరి సేవ కూడా కర్మయే కదా! కర్మలోకి వస్తారు, మాట్లాడుతారు లేక దృష్టిని ఇస్తారు, కోర్స్ చేయిస్తారు, మ్యూజియంను అర్థం చేయిస్తారు - ఇవన్నీ శ్రేష్ఠ కర్మలు అనగా సేవ. కనుక కర్మయోగి అనగా కర్మ చేసే సమయములో కూడా యోగము యొక్క బ్యాలెన్స్ ఉండాలి. కానీ మాకు బ్యాలెన్స్ తక్కువైపోతుంది అని మీరు స్వయమే అంటున్నారు. దీనికి కారణము ఏమిటి? అది మీకు బాగా తెలుసు కూడా, కొత్త విషయమేమీ కాదు. చాలా పాత విషయము. బాప్ దాదా చూసారు - సేవ అనగా కర్మ మరియు స్వ పురుషార్థము అనగా యోగయుక్తము, రెండింటి మధ్యన బ్యాలెన్స్ ఉంచేందుకు విశేషంగా ఒకటే పదాన్ని గుర్తు ఉంచుకోండి, అది ఏమిటి? తండ్రి 'చేయించేవారు' మరియు ఆత్మనైన నేను, (నేను ఫలానా అని కాదు) ఆత్మనైన నేను 'చేసేవాడిని'. కావున 'చేసేవారు, చేయించేవారు', ఈ ఒక్క మాట మీ బ్యాలెన్సును చాలా సహజతరం చేస్తుంది. స్వ పురుషార్థము యొక్క బ్యాలెన్స్ లేక గతి ఎప్పుడైనా తక్కువైతే, దానికి కారణమేమిటి? 'చేసేవాడిని' అన్నదానికి బదులుగా నేనే చేసేవాడిని, 'చేసేవాడిని' అన్నదానికి బదులుగా స్వయాన్ని 'చేయించేవాని' గా భావిస్తారు. నేను చేస్తున్నాను అని భావిస్తారు. ఎవరికి, ఏ విధమైన మాయ వచ్చినా కూడా దాని గేట్ ఏమిటి? మాయ యొక్క అన్నింటికంటే మంచి సహజమైన గేట్ గురించి మీకు తెలుసు కూడా - 'నేను'. ఈ గేట్ను ఇప్పుడింకా పూర్తిగా మూయలేదు. ఎలా మూస్తారంటే, మాయ దానిని సహజంగానే తెరుచుకుని వచ్చేస్తుంది. ఒకవేళ 'చేసేవాడిని' అని అనుకుంటే 'చేయించేవారు' తప్పకుండా గుర్తుకొస్తారు. 'చేస్తున్నాను' కానీ చేయించేవారు తండ్రి. 'చేయించేవారు' లేకుండా 'చేసేవారిగా' అవ్వలేరు. 'చేయించేవారి' స్మృతి రెండు రూపాలలో ఉండాలి. ఒకటేమో - తండ్రి 'చేయించేవారు' మరియు ఇంకొకటి - ఆత్మనైన నేను కూడా ఈ కర్మేంద్రియాల ద్వారా కర్మలు చేయించేవాడిని. దీని వలన ఏమి జరుగుతుందంటే - కర్మలు చేస్తూ కూడా కర్మల యొక్క మంచి లేక చెడు ప్రభావములోకి రారు. దీనినే - కర్మాతీత అవస్థ అని అంటారు.

మీ అందరి లక్ష్యం ఏమిటి? కర్మాతీతులుగా అవ్వాలి కదా! లేక కొద్ది-కొద్దిగా కర్మ బంధనము ఉన్నా పర్వాలేదా? ఉండాలా లేక ఉండకూడదా? కర్మాతీతులుగా అవ్వాలా? తండ్రి పట్ల ప్రేమకు గుర్తు - కర్మాతీతులుగా అవ్వటము. కనుక 'చేయించేవారిగా' అయ్యి కర్మలు చేయండి, చేయించండి. కర్మేంద్రియాలు మీ చేత చేయించకూడదు కానీ మీరు కర్మేంద్రియాలతో చేయించండి. స్వయాన్ని పూర్తిగా అతీతముగా భావిస్తూ కర్మలు చేయించాలి - ఈ అవగాహన ఇమర్జ్ రూపంలో ఉండాలి, మర్జ్ రూపములో కాదు. మర్జ్ రూపంలో అప్పుడప్పుడు 'చేయించేవారు' అన్నదానికి బదులుగా కర్మేంద్రియాలకు అనగా మనస్సు, బుద్ధి, సంస్కారాలకు వశం అయిపోతారు. కారణమేమిటి? 'చేయించే' ఆత్మను, యజమానిని, విశేష ఆత్మను, మాస్టర్ సర్వశక్తివాన్ ఆత్మను - ఈ స్మృతి యజమానత్వపు స్మృతిని కలిగిస్తుంది. లేదంటే ఒక్కోసారి మనసు మిమ్మల్ని నడిపిస్తుంది మరియు ఒక్కోసారి మీరు మనసును నడిపిస్తారు, అందుకే సదా, సహజంగా మన్మనాభవ స్థితి ఉండదు. నేను పూర్తిగా వేరు, కేవలం వేరు అనే కాదు కానీ యజమానిని కూడా, తండ్రిని స్మృతి చేసినప్పుడు నేను బాలకుడిని మరియు ఆత్మనైన నేను చేయించేవాడిని అన్నప్పుడు యజమానిని. ఇప్పుడు ఈ అభ్యాసము పట్ల అటెన్షన్ తక్కువ ఉంది. సేవలో చాలా బాగా నిమగ్నమై ఉన్నారు కానీ లక్ష్యము ఏమిటి? సేవాధారులుగా అవ్వడమా లేక కర్మాతీతులుగా అవ్వడమా? లేకపోతే రెండూ ఒకేసారి అవుతారా? ఈ అభ్యాసము

పక్కాగా ఉందా? ఇప్పుడిప్పుడే కొద్ది సమయము కొరకు ఈ అభ్యాసము చేయగలరా? వేరు అవ్వగలరా? లేదంటే ఎంతగా అట్యాచ్ అయిపోయారంటే డిట్యాచ్ అవ్వడానికి సమయము కావాలా? ఎంత సమయంలో వేరు అవ్వగలరు? 5 నిమిషాలు కావాలా, ఒక్క నిమిషము కావాలా లేక ఒక్క సెకండు కావాలా? ఒక్క సెకెండులో అవ్వగలరా?

పాండవులు ఒక్క సెకెండులో పూర్తిగా వేరు అవ్వగలరా? యజమాని అయిన ఆత్మ వేరు మరియు కర్మచారులైన కర్మేంద్రియాలు వేరు, ఈ అభ్యాసము ఎప్పుడు కావాలంటే అప్పుడు చేయగలగాలి. అచ్ఛా, ఇప్పుడిప్పుడే ఒక్క సెకెండులో అతీతముగా మరియు తండ్రికి ప్రియముగా అవ్వండి. శక్తిశాలి అభ్యాసము చేయండి - నేను ఉండడమే అతీతముగా ఉన్నాను, ఈ కర్మేంద్రియాలు నా సహచరులు, కర్మలలో సహచరులు కానీ నేను అతీతంగా మరియు ప్రియంగా ఉన్నాను. ఇప్పుడు ఒక్క క్షణంలో ఈ అభ్యాసాన్ని మళ్ళీ-మళ్ళీ చెయ్యండి. (డ్రిల్) సహజమనిపిస్తుందా లేక కష్టమనిపిస్తుందా? సహజమనిపిస్తే మొత్తము రోజంతటిలో కర్మలు చేసే సమయంలో ఈ స్మృతిని ఇమర్జ్ చేయండి, అప్పుడు కర్మాతీత స్థితి యొక్క అనుభవాన్ని సహజంగా చేస్తారు ఎందుకంటే సేవనైనా లేక కర్మనైనా వదలగలరా? వదిలేస్తారా? చేయాల్సిందే. తపస్యలో కూర్చోవటము, ఇది కూడా కర్మయే. కనుక కర్మ లేకుండా లేక సేవ లేకుండా ఉండలేరు మరియు అలా ఉండకూడదు కూడా ఎందుకంటే సమయము తక్కువ ఉంది కానీ సేవ ఇప్పటికీ ఇంకా ఎంతో ఉంది. సేవ యొక్క రూపురేఖలు మారాయి. కానీ ఇప్పటికీ అనేకమంది ఆత్మల ఫిర్యాదు మిగిలిపోయి ఉంది, అందుకే సేవ మరియు స్వ పురుషార్థము, ఈ రెండింటి యొక్క బ్యాలెన్స్ పెట్టండి. అంతేకానీ సేవలో చాలా బిజీగా ఉన్నాము కావున స్వ పురుషార్థము తక్కువైపోయింది అన్నట్లు ఉండకూడదు. అలా కాదు. సేవలో స్వ పురుషార్థము పట్ల అటెన్షన్ ఇంకా ఎక్కువ ఉండాలి ఎందుకంటే సేవలో మాయ వచ్చేందుకు చాలా రకాలుగా అవకాశం ఉంటుంది. పేరేమో సేవ, కానీ ఉండేది స్వార్థము. స్వయాన్ని ముందుకు తీసుకువెళ్ళాలి కానీ అలా వెళ్తూ ఉండగా బ్యాలెన్సును మర్చిపోకూడదు ఎందుకంటే సేవలోనే స్వభావ-సంబంధాల విస్తారము ఉంటుంది మరియు మాయ కూడా అవకాశాన్ని తీసుకుంటుంది. కొద్దిగా బ్యాలెన్స్ తక్కువైనా సరే, మాయ కొత్త-కొత్త రూపాలను ధరిస్తుంది, పాత రూపములో రాదు. కొత్త-కొత్త రూపాలలో, కొత్త-కొత్త పరిస్థితుల రూపంలో, సంపర్కాల రూపంలో వస్తుంది. ఒకవేళ సేవను విడిచిపెట్టి ప్రత్యేకంగా బాప్ దాదా కూర్చోబెడితే, 1 నెల కూర్చోబెడితే, 15 రోజులు కూర్చోబెడితే కర్మాతీతులుగా అయిపోతారా? ఒక నెల ఇస్తే, ఇంక అసలు ఏమీ చేయకండి, కూర్చునే ఉండండి, తపస్య చేయండి, భోజనాన్ని కూడా ఒకేసారి తయారుచేసుకోండి, అంతే, అప్పుడు కర్మాతీతులుగా అయిపోతారా? అవ్వరా?

ఒకవేళ బ్యాలెన్స్ యొక్క అభ్యాసము లేకపోతే ఎంత కూర్చున్నా సరే, ఒక నెల ఏమిటి, రెండు నెలలు కూర్చున్నా సరే మనసు కూర్చోదు, తనువు కూర్చుంటుంది. కానీ కూర్చోబెట్టాల్సింది మనసును, కేవలము తనువును మాత్రమే కాదు. తనువుతోపాటుగా మనసును కూడా కూర్చోబెట్టాలి, కేవలం బాబా మరియు నేను, ఇంకెవ్వరూ లేరు అన్నట్లు కూర్చుండిపోవాలి. మరి ఒక నెల ఇలాంటి తపస్య చేయగలరా లేక సేవ గుర్తుకొస్తుందా? బాప్ దాదా మరియు డ్రామా చూపిస్తూ ఉంటారు - రోజురోజుకూ సేవ పెరిగేదే ఉంది, కావున ఎలా కూర్చుండిపోతారు? సంవత్సరం క్రితం మీరు చేసిన సేవను మరియు ఈ సంవత్సరం చేసిన సేవను చూస్తే, పెరిగిందా లేక తగ్గిందా? పెరిగింది కదా! కోరుకోకపోయినా కూడా సేవా బంధనములో బంధింపబడి ఉన్నారు కానీ బ్యాలెన్సుతో సేవ బంధనము అనేది బంధనముగా ఉండదు, సంబంధము అవుతుంది. ఏ విధంగా లౌకిక సంబంధాలలో, ఒకటేమో కర్మ బంధనము మరియు ఇంకొకటి సేవా సంబంధము అని భావిస్తారు. బ్యాలెన్సు ఉన్నట్లయితే బంధనములా అనుభవమవ్వదు, సేవ యొక్క మధురమైన సంబంధము అని అనిపిస్తుంది. మరి ఏ అటెన్షన్ పెడతారు? సేవ మరియు స్వ పురుషార్థము యొక్క బ్యాలెన్సు. సేవ యొక్క అతి లోకి వెళ్ళకండి. నేనే చెయ్యాలి, నేనే చెయ్యగలను, ఇలా అనుకోకండి. చేయించేవారు చేయిస్తున్నారు, నేను నిమిత్తముగా 'చేసేవాడిని'. ఇలా అనుకుంటే బాధ్యత ఉన్నా కూడా అలసట తగ్గుతుంది. చాలామంది పిల్లలు ఏమంటారంటే - చాలా సేవ చేసాము కదా, అందుకే అలసిపోయాము, తల భారమైపోయింది. సేవ వలన తల భారమవ్వదు, అంతేకాక 'చేయించేవారైన' తండ్రి చాలా బాగా మసాజ్ చేస్తారు. కావున తల మరింత తాజాగా అవుతుంది. అలసట ఉండదు, ఎక్స్ ట్రా శక్తి వస్తుంది. సైన్స్ మందుల ద్వారా శరీరానికి శక్తి వస్తుంది అన్నప్పుడు, మరి తండ్రి స్మృతి ద్వారా ఆత్మలో శక్తి రాదా? మరియు ఆత్మలో శక్తి వచ్చినప్పుడు శరీరముపై ఆ ప్రభావము ఆటోమేటిక్ గా పడుతుంది. అనుభవజ్ఞులు కూడా, అప్పుడప్పుడు అనుభవమవుతుంది కదా. మళ్ళీ నడుస్తూ-నడుస్తూ ఉండగా లైన్ మారిపోతుంది అప్పుడు తెలియదు కూడా. మళ్ళీ ఎప్పుడైనా ఉదాసీనత, అలసట కలిగినప్పుడు లేక తల భారమైనప్పుడు - ఏమైంది? ఎందుకైంది? అన్న తెలివి వస్తుంది. మరి కేవలము 'చేసేవారు' మరియు 'చేయించేవారు'

అన్న ఒక్క మాటను గుర్తు చేసుకోండి, ఇది కష్టమా లేక సహజమా? హాజీ అని చెప్పండి. అచ్ఛా.

ఇప్పుడు 9 లక్షలమంది ప్రజలను తయారుచేసారా? విదేశాలలో ఎంతమంది తయారయ్యారు? 9 లక్షలమంది తయారయ్యారా? భారత్ లో తయారయ్యారా? తయారవ్వలేదు. కనుక మీరే సమాప్తి అనే గడియారంలోని ముల్లును ముందుకు కదలనివ్వటం లేదు. బ్యాలెన్సు ఉంచండి, డైమండ్ జూబ్లీ కదా, కనుక బాగా సేవ చెయ్యండి కానీ బ్యాలెన్సు ఉంచి సేవ చేసినట్లయితే ప్రజలు త్వరగా తయారవుతారు. సమయము పట్టదు. ప్రకృతి కూడా చాలా అలసిపోయింది, ఆత్మలు కూడా నిరాశాపరులుగా అయిపోయారు. నిరాశాపరులుగా అయినప్పుడు ఎవరిని గుర్తు చేస్తారు? భగవంతుడిని, తండ్రిని గుర్తు చేస్తారు, కానీ వారి పూర్తి పరిచయము లేని కారణంగా దేవీ-దేవతలైన మిమ్మల్ని ఎక్కువ గుర్తు చేస్తారు. మరి నిరాశలో ఉన్న ఆత్మల పిలుపు మీకు వినపడటం లేదా? వినిపిస్తుందా లేక మీ ఆనందములోనే మీరు ఉండిపోయారా? దయార్ద్ర హృదయులు కదా! తండ్రిని కూడా ఏమంటారు? దయార్ద్ర హృదయుడు. మరియు అన్ని ధర్మాలవారు దయను తప్పకుండా కోరుకుంటారు, సుఖాన్ని కోరుకోరు కానీ దయ అయితే అందరికీ కావాలి. మరి దానిని ఇచ్చేవారు ఎవరు? మీరు ఇచ్చేవారే కదా? లేక తీసుకునేవారా? తీసుకుని ఇచ్చేవారు. దాత పిల్లలు కదా! కావున మీ సోదరీ-సోదరుల పట్ల దయార్ద్ర హృదయులుగా అవ్వండి మరియు దయార్ద్ర హృదయులై సేవ చేస్తే అందులో నిమిత్త భావము స్వతహాగానే ఉంటుంది. ఎవరి పట్లనైనా, వారు ఎంత చెడ్డవారైనా కానీ ఒకవేళ మీకు ఆ ఆత్మ పట్ల దయ ఉన్నట్లయితే మీకు వారి పట్ల ఎప్పుడూ కూడా ద్వేషము, ఈర్ష్య లేక క్రోధము యొక్క భావన రాదు. దయా భావన సహజంగా నిమిత్త భావాన్ని ఇమర్జ్ చేస్తుంది. ఏదో ఉద్దేశ్యపూరితమైన దయ కాదు, సత్యమైన దయ ఉండాలి. ఉద్దేశ్యపూరితమైన దయ కూడా ఉంటుంది, ఎవరైనా ఒక ఆత్మ పట్ల లోపల మోహము ఉంటుంది కానీ వారిపై దయ కలుగుతుంది అనుకుంటారు, అది ఉద్దేశ్యపూరితమైన దయ. అది సత్యమైన దయ కాదు, సత్యమైన దయలో ఎటువంటి మోహము ఉండదు, ఎటువంటి దేహభానము ఉండదు, ఆత్మ ఆత్మపై దయ చూపిస్తుంది. దేహాభిమానము లేక దేహానికి సంబంధించిన ఎటువంటి ఆకర్షణ యొక్క నామ-రూపాలు కూడా ఉండవు. కొందరి మోహము శరీరముతో ఉంటుంది మరియు కొందరి మోహము గుణాలు, విశేషతలు పట్ల కూడా ఉంటుంది. కానీ విశేషతలను మరియు గుణాలను ఇచ్చేవారు ఎవరు? ఆత్మ ఎంత గొప్పదైనా కానీ వారు తండ్రి నుండి తీసుకునేవారు. అవి తమవి కావు, వాటిని తండ్రి ఇచ్చారు. కావున డైరెక్టుగా దాత నుండి ఎందుకు తీసుకోకూడదు. అందుకే స్వార్థముతో కూడిన దయ ఉండకూడదు అని చెప్పారు. కొంతమంది పిల్లలు కాస్త చంచలత్వం చేస్తారు, ఉండేది స్వార్థము కానీ నాకు దయ కలుగుతుంది అని చెప్తారు. వేరే ఏమీ లేదు, కేవలము దయ కలుగుతుంది అని అంటారు. కానీ చెక్ చేసుకోండి - నిస్వార్థ దయ ఉందా? మోహము నుండి ముక్తిగా ఉన్న దయ ఉందా? ఏదైనా అల్పకాలిక ప్రాప్తి కారణంగానైతే దయ ఉండటం లేదు కదా? ఇంకా ఏమంటారంటే - ఆమె చాలా మంచివారు కదా, అతను చాలా మంచివారు కదా, అందుకే కాస్త... కాస్త అన్నదానికి అనుమతి లేదు. ఒకవేళ కర్మాతీతులుగా అవ్వాలనుకుంటే ఇవన్నీ ఆటంకాలు, ఇవి దేహాభిమానములోకి తీసుకొస్తాయి. మంచివారే, కానీ అలా తయారుచేసేవారు ఎవరు? మంచిని ధారణ చెయ్యండి కానీ మంచికి ప్రభావితులవ్వకండి. అతీతమైనవారు మరియు తండ్రికి ప్రియమైనవారు. ఎవరైతే తండ్రికి ప్రియమైనవారో, వారు సదా సురక్షితులుగా ఉంటారు. అర్థమైందా!

ఒకవేళ సేవను పెంచుతున్నారంటే మరియు పెంచాల్సిందే కూడా, కావున స్థాపనను కూడా సమీపంగా తీసుకురావాలా, వద్దా? ఎవరు తీసుకువస్తారు? తండ్రి తీసుకువస్తారా? అందరూ తీసుకువస్తారు. సహచరులు కదా! సహచరులైన పిల్లలైన మీరు లేకుండా తండ్రి కూడా ఒంటరిగా ఏమీ చెయ్యలేరు. చూడండి, తండ్రికి ఒకవేళ అర్థం చేయించాల్సి ఉన్నా కూడా శరీరాన్ని ఆధారంగా తీసుకోవాల్సి ఉంటుంది. శరీరాన్ని ఆధారంగా తీసుకోకుండా మాట్లాడగలరా? పాత బండి అయినా లేక మంచిదైనా, ఆధారము అయితే తీసుకోవాల్సి ఉంటుంది. ఆధారము లేకుండా చెయ్యలేరు. బ్రహ్మాబాబా యొక్క ఆధారాన్ని తీసుకున్నారు కదా, అప్పుడే మీరు బ్రాహ్మణులుగా అయ్యారు. బ్రహ్మాకుమారులు అని అంటారు, శివకుమారులు అని అనరు ఎందుకంటే నిరాకార తండ్రి కూడా సాకారాన్ని ఆధారముగా తీసుకోవాల్సిందే. ఏ విధంగా సాకార బ్రహ్మను ఆధారముగా తీసుకున్నారు, ఇప్పుడు కూడా బ్రహ్మ యొక్క అవ్యక్త ఫరిశ్తా రూపములో ఆధారము తీసుకోకుండా మీ పాలనను చెయ్యలేరు. సాకారములో తీసుకున్నా, ఆకార రూపములో తీసుకున్నా కానీ ఆత్మ యొక్క ఆధారాన్ని, తోడును తప్పకుండా తీసుకోవాల్సే ఉంటుంది. ఆ మాటకొస్తే వారు ఆల్మైటీ అథారిటీయే (సర్వశక్తివంతుడు), ఇంద్రజాలికుడు వినాశీ ఆటను క్షణములో చూపించగలిగినప్పుడు మరి ఆల్మైటీ అథారిటీ ఏది కావాలంటే అది చెయ్యలేరా? చెయ్యగలరా? ఇప్పుడిప్పుడే వినాశనాన్ని తీసుకురాగలరా? ఒంటరిగా తీసుకురాగలరా? ఒంటరిగా చెయ్యలేరు. వారు ఆల్మైటీ అథారిటీనే, కానీ

సహచరులైన మీ సంబంధములో బంధింపబడి ఉన్నారు. కావున తండ్రికి మీపై ఎంత ప్రేమ ఉంది. చెయ్యాలనుకుంటే చెయ్యగలరు, కానీ చెయ్యరు. మ్యాజిక్ స్టిక్ ను తిప్పలేరా? కానీ తండ్రి ఏమంటారంటే - రాజ్యాధికారులుగా ఎవరవుతారు? తండ్రి అవుతారా? మీరు అవుతారు. స్థాపన చేసేస్తారు, వినాశనము చేసేస్తారు, కానీ రాజ్యం ఎవరు చేస్తారు? మీరు లేకుండా పని అవుతుందా? అందుకే తండ్రి మిమ్మల్నందరినీ కర్మాతీతంగా చెయ్యాల్సిందే. తయారవ్వాల్సిందేనా లేక తండ్రి మిమ్మల్ని బలవంతంగా తయారుచెయ్యాలా? తండ్రి తయారుచెయ్యాల్సిందే మరియు మీరందరూ తయారవ్వాల్సిందే. ఇది మధురమైన డ్రామా. డ్రామా మంచిగా అనిపిస్తుంది కదా? లేక ఇలా తయారయ్యిందేమిటి అని అప్పుడప్పుడు విసుగు అనిపిస్తుందా? ఇది మారాలి అని అనుకుంటారా? తండ్రి కూడా అంటారు - ఇది తయారై తయారుచేయబడిన డ్రామా, ఇది మారదు. ఇది రిపీట్ అవుతుందే కానీ మారదు. డ్రామాలో మీ ఈ అంతిమ జన్మకు శక్తులు ఉన్నాయి. ఇది డ్రామాయే కానీ ఈ డ్రామాలో ఈ శ్రేష్ఠ బ్రాహ్మణ జన్మలో ఎన్నో శక్తులు లభించి ఉన్నాయి. తండ్రి విల్ చేసారు, అందుకే విల్ పవర్ ఉంది. కావున ఏ మాటను గుర్తు పెట్టుకుంటారు? 'చేసేవారు-చేయించేవారు'. పక్కాయేనా లేక విమానంలో వెళ్తూ-వెళ్తూ మర్చిపోతారా? మర్చిపోకండి.

ఇప్పుడు మళ్ళీ స్వయాన్ని శరీర బంధనము నుండి అతీతంగా, కర్మాతీత స్థితిలో, కర్మలు చేయిస్తున్నాను కానీ అతీతముగా ఉన్నాను, చూస్తున్నాను, మాట్లాడుతున్నాను కానీ అతీతముగా ఉన్నాను, యజమాని మరియు తండ్రి ద్వారా నిమిత్తమైన ఆత్మను, ఈ స్మృతిలో మళ్ళీ మనసు-బుద్ధిని స్థితి చేయండి. (డ్రిల్) అచ్ఛా.

నలువైపులా ఉన్న సదా సేవ యొక్క ఉల్లాస-ఉత్సాహాలలో ఉండే సేవాధారీ ఆత్మలకు, సదా స్వ పురుషార్థము మరియు సేవ, ఈ రెండింటి బ్యాలెన్సును ఉంచే ఆనంద స్వరూప ఆత్మలకు, సదా నిస్వార్థ దయార్ద్ర హృదయులై సర్వాత్మల పట్ల సత్యమైన దయను చూపించే విశేష ఆత్మలకు, సదా క్షణములో స్వయాన్ని కర్మ బంధనము నుండి మరియు అనేక రాయల్ బంధనాల నుండి విముక్తులుగా చేసే తీవ్ర పురుషార్థీ ఆత్మలకు బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు నమస్తే.

వరదానము:- ఆజ్ఞాకారులుగా అయి తండ్రి సహాయాన్ని మరియు దీవెనలను అనుభవం చేసే సఫలతామూర్త భవ

తండ్రి ఆజ్ఞ ఏమిటంటే - ''నన్నొక్కరినే స్మృతి చేయండి''. ఒక్క తండ్రే ప్రపంచము, అందుకే హృదయంలో తండ్రి తప్ప ఇంకేమీ ఇమిడి ఉండకూడదు. ఒకే మతము, ఒకే బలము, ఒకే విశ్వాసము... ఎక్కడైతే ఆ ఒక్కరు ఉంటారో, అక్కడ ప్రతి కార్యంలో సఫలత ఉంటుంది. అటువంటివారికి ఎటువంటి పరిస్థితినైనా దాటడం సహజము. ఆజ్ఞను పాటించే పిల్లలకు తండ్రి దీవెనలు లభిస్తాయి, అందుకే కష్టము కూడా సహజమైపోతుంది.

స్లోగన్:- కొత్త బ్రాహ్మణ జీవితపు స్మృతిలో ఉన్నట్లయితే ఏ పాత సంస్కారమూ ఇమర్జ్ అవ్వదు.